నేడు కబీర్‌నగర్ సంక్షేమ సంఘానికి ఎన్నికలు

అల్లాపూర్, ఫిబ్రవరి 8: మోతీనగర్ పరిధిలోని కబీర్‌నగర్ సంక్షేమ సంఘం అధ్యక్ష పదవికి నేడు ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఎన్నికల అధికారి సంఘం సురేందర్‌గౌడ్ పేర్కొన్నారు. ప్రతి రెండేళ్లకోసారి జరిగే అధ్యక్ష పదవి ఎన్నికలు జరుగుతాయి. ఈసారి ముగ్గురు అభ్యర్థులు పోటీ పడుతున్నారు. జోసఫ్ కెరీటన్, లక్ష్మీనారాయణ, నీరజ్‌దూబే పోటీ పడుతున్నారు. ఆదివారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు ఎన్నికలు నిర్వహిస్తారు. అనంతరం ఓట్ల లెక్కింపు ఫలితాలను వెల్లడించనున్నట్లు ఎన్నికల అధికారి తెలిపారు. కాలనీవాసులు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరుతున్నారు.

ఘనంగా విగ్రహ ప్రతిష్ఠాపన

కేపీహెచ్‌బీ కాలనీ, ఫిబ్రవరి 8 : బాలాజీనగర్ కాలనీలో నిర్మించిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో విగ్రహ ప్రతిష్ఠాపన అంగరంగ వైభవంగా సాగుతున్నాయి. ఈ వేడుకల్లో భాగంగా శనివారం మహాగణపతిపూజ, పుణ్యాహవాచనం తదితర పూజలు జరిగాయని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

ఎమ్మెల్యే వివేకానంద్‌కు శుభాకాంక్షల వెల్లువ

కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌ను గజమాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలుపుతున్న పార్టీ శ్రేణులు

కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 8: కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే వివేకానంద్ శాసనసభ విప్‌గా నియమితులైన సందర్భంగా నియోజకవర్గ పార్టీ శ్రేణులు, ప్రజల నుంచి అభినందనలు, శుభాకాంక్షలతో వెల్లువెత్తాయి. పేట్ బషీరాబాద్‌లోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌ను శనివారం నియోజకవర్గ ప్రజలు, నాయకులు, అభిమానులు, ఆయనను కలుసుకుని అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీ నాయకత్వం తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని ప్రజలకు మరింత సమర్థవంతమైన సేవలు అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. అనంతరం వివిధ కాలనీలు బస్తీలు నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను ఎమ్మెల్యేకు విన్నవించుకోగా ఆయన తక్షణమే సంబంధిత అధికారులకు వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, సంక్షేమ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

అమృతాలయం ఆలయంలో పూజలు

కుత్బుల్లాపూర్‌లోని చింతల్‌లోని అమృతాలయం దేవాలయ వార్షికోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ పాల్గొని పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వివేకానంద మాట్లాడుతూ ఈ వార్షికోత్సవం ద్వారా ప్రజల్లో ఐక్యత, భక్తిభావాన్ని పెంపొందిస్తాయని అన్నారు. కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు వెంకటేశ్వరరావు, నరసింహ, యాదగిరి, సంజీవరెడ్డి, ఆంజనేయులుచారి, కిషోర్‌చారి, రవి, బాలయ్య, శ్రీనివాస్, అజయ్, శ్రీనాథ్, వెంకటేశ్, నాయకులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రజలకు మౌలిక వసతులు కల్పిస్తా

అల్లాపూర్, ఫిబ్రవరి 8: నియోజకవర్గ ప్రజలకు మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. అల్లాపూర్ డివిజన్ పరిధిలోని శ్రీ వివేకానందనగర్ వార్డు కార్యాలయంలో ప్రజల అభ్యర్థన మేరకు ఓ గదిని వివేకానంద నగర్ సంక్షేమ సంఘానికి ఎమ్మెల్యే కేటాయించారు. ఈ నేపథ్యంలో శనివారం స్థానిక కార్పొరేటర్ సబిహబేగం, వివేకానందనగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్‌రావుతో కలిసి ఎమ్మెల్యే సంక్షేమ సంఘానికి సంబంధించిన కమ్యూనిటీహాల్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. స్థానికంగా నెలకొన్న ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు తన దృష్టికి తీసుకువస్తే.. వాటి పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మేడ్చల్ జిల్లా మైనార్టీ అధ్యక్షుడు మహమ్మద్ గౌస్ ఉద్దీన్, జగన్నాథం, శ్రీనివాస్, మధుసూదనాచారి, తిరుపతి, వీరారెడ్డి పాల్గొన్నారు.

దైవ చింతనతో మానసిక ప్రశాంతత

మూసాపేట : దైవ చింతనతో మానసిక ప్రశాంతత కలుగుతుందని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. మూసాపేట డివిజన్ పరిధి అవంతినగర్ తోట కాలనీలోని ఆంజనేయ స్వామి ధ్వజస్తంభం పున:ప్రతిష్ఠాపన కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎమ్మెల్యే కృష్ణారావు, డివిజన్ బీఆర్ఎస్ మాజీ కార్పొరేటర్ శ్రావణ్‌కుమార్ హాజరై స్వామి వారికి పూజలు చేశారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు కృష్ణారావు, శ్రావణ్‌ను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ సి.హెచ్ సత్యనారయణ, డివిజన్ అధ్యక్షుడు శ్రీనివాస్, కాలనీ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, సత్యనారయణ పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్‌ఫండ్‌తో పేదలకు భరోసా

బాధిత కుటుంబాలకు చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

లబ్ధిదారులకు చెక్కుల అందజేత

కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 8 : పేదల ఆరోగ్యానికి సీఎం రిలీఫ్‌ఫండ్‌తో భరోసా ఏర్పడుతుందని ఎమ్మెల్యే కె.పి వివేకానంద్ అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జగద్గిరిగుట్ట దేవమ్మబస్తీకి చెందిన వై.రమేశ్, సూరారం కాలనీ ఎన్టీఆర్‌నగర్‌కు చెందిన డి.సునంద ఇటీవలే అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేట్ దవాఖానలో చికిత్స పొందారు. కాగా ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కోవడంతో ఎమ్మెల్యేను ఆశ్రయించారు. స్పందించిన ఎమ్మెల్యే బాధిత కుటుంబానికి భరోసానిచ్చారు. ముఖ్యమంత్రి సహాయనిధి కింద రూ.1.75 లక్షలు మంజూరు చేయించారు. సంబంధిత చెక్కును శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో 129 డివిజన్ కార్పొరేటర్ సత్యనారాయణ, 126 డివిజన్ అధ్యక్షుడు రుద్రఅశోక్, 130 డివిజన్ అధ్యక్షుడు శ్రీకాంత్, వార్డు సభ్యురాలు ఇంద్రారెడ్డి పాల్గొన్నారు.

కేపీహెచ్‌బీ కాలనీ ఎస్‌హెచ్‌ఓగా రాజశేఖర్ రెడ్డి

బాధ్యతలు స్వీకరిస్తున్న రాజశేఖర్‌రెడ్డి

కేపీహెచ్‌బీ కాలనీ, ఫిబ్రవరి 9 : కేపీహెచ్‌బీ కాలనీ పోలీస్‌స్టేషన్ ఎస్‌హెచ్‌వోగా ఎస్. రాజశేఖర్‌రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. ఇన్నాళ్లు ఎస్‌హెచ్‌వోగా పనిచేసిన వెంకటేశ్వరరావు సైబరాబాద్ సీటీసీకి బదిలీ వెళ్లగా.. గచ్చిబౌలి ట్రాఫిక్ ఎస్‌హెచ్‌వోగా పనిచేస్తున్న ఎస్ రాజశేఖర్‌రెడ్డిని కాలనీ పోలీస్‌స్టేషన్ ఎస్‌హెచ్‌వోగా నియమిస్తూ కమిషనర్ ఆదేశాలు జారీచేసిన విషయం తెలిసిందే. శనివారం ఆయన బాధ్యతలు స్వీకరించారు. పోలీస్‌స్టేషన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని తెలిపారు.

శంభీపూర్ కృష్ణను కలిసిన పలువురు నేతలు

దుండిగల్, ఫిబ్రవరి 8 : తమ బస్తీలు, కాలనీలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ పలువురు బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, నేతలు, సంక్షేమ సంఘాల ప్రతినిధులు, మహిళలు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బీఆర్ఎస్ నేత, మాజీ కౌన్సిలర్ శంభీపూర్ కృష్ణను కలిసి విన్నవించారు. ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు వెళ్తున్నామన్నారు.

విజేత జట్టుకు బహుమతి ప్రదానం

విజేత బృందాన్ని అభినందిస్తున్న కళాశాల కరస్పాండెంట్ రాజశ్రీ

మియాపూర్ నమస్తే తెలంగాణ: ఇంటర్ కాలేజ్ టగ్ ఆఫ్ వార్ టోర్నమెంట్ పోటీలు తార్నాకలోని సరోజినీ నాయుడు వనిత ఫార్మసీ కళాశాల ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ పోటీలో మొత్తం 18 బృందాలు తలపడగా, హైదర్‌నగర్ డివిజన్ పరిధిలోని రిషి మహిళా కళాశాలకు చెందిన జట్టు ప్రథమ విజేతగా నిలిచింది. ఈ మేరకు బంగారు పతకాన్ని ఈ కళాశాల జట్టు పొందారు. బంగారు బహుమతులను సాధించడంపై కళాశాల కరస్పాండెంట్ రాజశ్రీ ఆనందం వ్యక్తం చేశారు. ఈ మేరకు విజేత జట్టును కరస్పాండెంట్, ఉపాధ్యాయులు అభినందించారు.

జనసేన పార్టీకి గాజుగ్లాసు గుర్తు కేటాయింపు

కేపీహెచ్‌బీ కాలనీ, ఫిబ్రవరి 8 : తెలంగాణ రాష్ట్రంలో జనసేన పార్టీకి గుర్తింపునిస్తూ.. గాజు గ్లాసు గుర్తును కేటాయించడాన్ని హర్షిస్తూ.. శనివారం కేపీహెచ్‌బీ కాలనీలోని జనసేన పార్టీ కార్యాలయంలో సంబురాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ కూకట్‌పల్లి ఇన్‌చార్జి ముమ్మారెడ్డి ప్రేమ్‌కుమార్ మాట్లాడుతూ పవన్ కల్యాణ్ నేతృత్వంలోని జనసేన పార్టీ అంచలంచెలుగా ఎదుగుతుందని, రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో సత్తా చాటుతుందని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జనసేన నేతలు, మహిళలు ఉన్నారు.

ఆర్థిక ఇబ్బందులతో గృహిణి ఆత్మహత్య

మూసాపేట : ఆర్థిక ఇబ్బందులతో ఓ గృహిణి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన కూకట్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్సై దీక్షిత తెలిపిన వివరాల ప్రకారం.. ఈస్ట్ గోదావరి జిల్లా గిద్దనపల్లికి చెందిన బెసెట్టి సత్తిబాబు, కనకరత్నం దంపతులు కూకట్‌పల్లి పరిధి సుమిత్రనగర్‌లో నివాసం ఉంటున్నారు. సత్తిబాబు సెంట్రింగ్ పనులు చేస్తుంటాడు. కనకరత్నం గృహిణి. వీరు కొన్ని రోజులుగా ఆర్థిక సమస్యలతో బాధపడుతున్నారు. కనకరత్నం శనివారం ఇంట్లో ఎవరూలేని సమయంలో ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. భర్త గమనించి హుటాహుటిన దవాఖానకు తరలించారు. అప్పటికే ఆమె మరణించినట్లు వైద్యులు తెలిపారు. భర్త సత్తిబాబు ఫిర్యాదు మేరకు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని గాంధీ దవాఖానకు తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

ఆకట్టుకున్న నృత్య ప్రదర్శనలు

మాదాపూర్, ఫిబ్రవరి (నమస్తే తెలంగాణ) 8 : కళాకారులు నృత్య ప్రదర్శనతో ఆహూతులను అలరించారు. మాదాపూర్‌లోని అన్నమాచార్య భావన వాహినిలో పద్మశ్రీ, డా. శోభరాజు ఆధ్వర్యంలో శనివారం కళాకారులతో కలిసి నృత్య కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా లహరి డ్యాన్స్ అకాడమీ గురువు ఝాన్సీరామ్ తన శిష్య బృందం శాన్వి, దీక్షిత, సాహితీ, హర్షిత, లక్షిత, తనుశ్రీ, నవ్య, నందిని, ఆద్విక, లక్ష్మి, లాస్యారెడ్డి, నందగోపాల్, నిత్యనందిని, వేదశ్రీ, మోక్షదృతి, అన్షు సంయుక్త ఆధ్వర్యంలో వినాయక కౌత్వం, ముద్దుగారే, దశావతారం, పలుకే బంగారమాయేనా, విన్నపాలు వినవలె,తదితర ప్రసిద్ధి చెందిన సంకీర్తనలకు కూచిపూడి నృత్య ప్రదర్శన చేసి ఆహూతులను ఆద్యంతం అలరించారు. అనంతరం పద్మశ్రీ శోభ రాజు కళాకారులను సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. సిద్ధి వేంకటేశ్వర స్వామి వారికి పూజలు చేశారు.

నృత్య ప్రదర్శనలిస్తున్న కళాకారులు

పేదలకు అండగా సీఎం సహాయ నిధి

సీఎం సహాయ నిధి మంజూరు పత్రాలను అందజేస్తున్న అరికెపూడి గాంధీ

మియాపూర్ ఫిబ్రవరి 8: శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని పాపిరెడ్డి కాలనీకి చెందిన మనోజ్ కుమార్‌కు అత్యవసర వైద్య సేవల నిమిత్తం సీఎం సహాయ నిధి ద్వారా రూ.3 లక్షలు, ఆల్విన్‌కాలనీ డివిజన్ పరిధిలోని సాయిచరణ్ కాలనీకి చెందిన భీమరాజుకు రూ.1.5 లక్షల నిధుల మంజూరు పత్రాలను పీఏసీ చైర్మన్ అరికపూడి గాంధీ శనివారం తన నివాసంలో బాధిత కుటుంబాలకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం సహాయ నిధి పేదలకు అండగా నిలుస్తుందన్నారు. కార్యక్రమంలో సాంబయ్య, ఖాసీం, లీయాఖత, శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆస్తిపన్ను వసూలు ముమ్మరం చేయండి

కాప్రా, ఫిబ్రవరి 8:కాప్రాసర్కిల్‌లో ఆస్తిపన్ను వసూళ్లను ముమ్మరం చేయాలని సర్కిల్ డిప్యూటీకమిషనర్ సూచించారు. సర్కిల్ కార్యాలయంలో రెవెన్యూ విభాగానికి చెంది న బిల్ కలెక్టర్లు, టాక్స్ ఇన్‌స్పెక్టర్లు, వాల్యుయేషన్ అధికారులతో శనివారం జరిగిన సమావేశంలో డీసీ మాట్లాడుతూ 2024-2025 సంవత్సరానికి గాను ఆస్తిపన్ను వసూళ్ల టార్గెట్ రూ.72.43కోట్లను సాధించే దిశగా అధికారులు, సిబ్బంది కృషి చేయాలని సూ చించారు. శనివారం వరకు రూ.48.11 కోట్ల ఆస్తిపన్ను వసూలు జరిగినట్టు అధికారులు వెల్లడించారు. ఈ ఆర్థిక సంవత్సరం ముగియడానికి నెల 20 రోజులు మాత్రమే మిగిలి ఉండగా ఇంకా రూ.24.31 కోట్ల ఆస్తిపన్ను వసూలు చేయాల్సి ఉంది. ఈ ఏడాది వసూ లు లక్ష్యం సాధించేందుకు అధికారులు తీవ్రంగా శ్రమించాల్సి ఉంటుంది. ఈ మేరకు రెవెన్యూవిభాగం అధికారులకు, సిబ్బందికి దిశానిర్దేశం చేశారు.

నిధుల కేటాయింపులో అన్యాయం

కేంద్ర బడ్జెట్ కు వ్యతిరేకంగా నిరసన తెలుపుతున్న ఎంసీపీఐయూ నేతలు

మియాపూర్, నమస్తే తెలంగాణ : ఇటీవల పార్లమెంటులో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై ఎంసీపీఐయూ ఆధ్వర్యంలో మియాపూర్ డివిజన్ పరిధిలోని ప్రధాన రహదారిపై కేంద్ర బడ్జెట్‌కు వ్యతిరేకంగా నిరసన చేశారు. ఈ సందర్భంగా పార్టీ నాయకుడు అనిల్‌కుమార్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ దోపిడీదారులకు అనుకూలంగా శ్రమజీవులకు వ్యతిరేకంగా ఉందన్నారు. పేదలకు ఉపయోగపడే పథకాలకు నిధుల్లో కోత విధించినట్లు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి నిధులు తగ్గించారని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి ప్రత్యేక నిధులు ఇవ్వకపోవడం శోచనీయమన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు కళావతి, పుష్ప, దశరథనాయక్, దానయ్య, తుకారం శివాని, అనిత, రాజు, దేవేందర్ పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

మాదాపూర్, ఫిబ్రవరి (నమస్తే తెలంగాణ) 8: వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని విద్యుత్ సమస్యలు రాకుండా ఉండేందుకు ట్రాన్స్ కో అధికారులు పలు చర్యలు తీసుకుంటున్నారు. ఇందులో భాగంగా చందానగర్ సబ్‌స్టేషన్ పరిధిలోని పలుచోట్ల నూతన ఫీడర్లను ఏర్పాటు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆదివారం 11 కేవీ ఆదిత్య ఇంపీరియల్ హైట్స్‌ఫీడర్, 11 కేవీ మార్తాండనగర్ ఫీడర్ పరిధిలో ఆదిత్య ఇంపీరియల్ హైట్స్, మార్తాండనగర్ ఏరియా, ప్రేమ్‌నగర్, న్యూ హఫీజ్‌పేట్, సీఎం తోట, నార్నె ఎస్టేట్స్, ప్రేమ్‌నగర్ బీబ్లాక్ ప్రాంతాల్లో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు, 11 కేవీ మార్కెట్ ఫీడర్ పరిధిలో ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు, 11 కేవీ ప్రేమ్‌నగర్ ఫీడర్ పరిధిలోని మధ్యాహ్నం 12:30 నుంచి 3:30 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడనున్నట్లు ఆమె తెలిపారు.

నగదు ప్రోత్సాహకం అందజేత

విద్యార్థినికి నగదు ప్రోత్సాహకాన్ని అందజేస్తున్న ఫౌండేషన్ చైర్మన్ విజయ్‌కుమార్

మాదాపూర్, ఫిబ్రవరి (నమస్తే తెలంగాణ) 8: చదువులో రాణిస్తున్న ఇంటర్ విద్యార్థినికి రూ.25 వేల ప్రోత్సాహకాన్ని అందజేసి చేయూతగా నిలిచింది హోప్ ఫౌండేషన్. శనివారం ఫౌండేషన్ కార్యాలయంలో చందానగర్ శాంతి నగర్‌కు చెందిన భార్గవి ఇంటర్ మొదటి సంవత్సరం విద్యను అభ్యసిస్తుంది. విద్యలో రాణిస్తున్న భార్గవికి హోప్ ఫౌండేషన్ ద్వారా రూ. 25వేల నగదును ఫౌండేషన్ చైర్మన్ కొండా విజయ్‌కుమార్ అందజేశారు. కార్యక్రమంలో చంద్రశేఖర్, సదాశివుని విజయ్‌కుమార్, మధుసూదన్ రెడ్డి, మల్లేశ్‌యాదవ్, మల్లారెడ్డి పాల్గొన్నారు.

రైల్వే అండర్ పాస్‌ను ప్రారంభించాలి

మేడ్చల్, ఫిబ్రవరి 8: మేడ్చల్ పట్టణంలోని శ్రీ దాక్షాయణి సమేత రామలింగేశ్వర కల్యాణ మహోత్సవం ఈనెల 26న జరుగనున్న సందర్భంగా ఆలయ సమీపంలో నిర్మాణంలో ఉన్న రైల్వే అండర్ పాస్ నిర్మాణాన్ని ఈనెల 25లోగా ప్రారంభించాలని పట్టణ నాయకులు కాంట్రాక్టర్‌కు సూచించారు. శనివారం రైల్వే అండర్ పాస్ నిర్మాణ పనులను కాంట్రాక్టర్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ భక్తులకు ఇబ్బంది కల్గకుండా అండర్ పాస్‌ను ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ దుర్గం శివశంకర్, నాయకులు వేముల శ్రీనివాస్ రెడ్డి, రాకేశ్, కొడె మహేశ్, సత్యనారాయణ, నర్సింహ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇష్టారాజ్యంగా ప్లెక్సీల ఏర్పాటు

తాజా మాజీ ఎమ్మెల్యే అండతో నిబంధనలకు నీళ్లు

చోద్యం చూస్తున్న కొంపల్లి మున్సిపాలిటీ అధికారులు, అల్వాల్ ట్రాఫిక్ పోలీసులు

దూలపల్లి టీ జంక్షన్ వద్ద ఏర్పాటు చేసిన అధికార పార్టీ నేతల ప్రచార ప్లెక్సీ

కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 8 : అధికార పార్టీ నేతలు తమ హోదాను చాటుకునేందుకు పార్టీ అధినేతల ఫొటోలతో కూడిన ప్లెక్సీల బోర్డులను విచ్చలవిడిగా ఏర్పాటు చేయడంతో అవి కాస్త ప్రయాణికులు, వాహనదారులకు ఇబ్బందికరంగా మారుతున్నాయని మండిపడుతున్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలో దూలపల్లి ప్రధాన రహదారిపై అధికార పార్టీకి చెందిన నేతలు తమ అధినేతల మెప్పును పొందేందుకు గత కొన్ని రోజులు విచ్చలవిడిగా.. ఇష్ట రాజ్యంగా ప్రకటనల బోర్డులు ఏర్పాటు చేస్తున్నారు. దూలపల్లి టీ జంక్షన్ నుంచి విలేజ్‌కి వెళ్లే ప్రధాన రహదారిపై ఇటీవల హెచ్ఎండీఏ నేతృత్వంలో రోడ్డును అభివృద్ధి చేసి దానికి ప్రకటన బోర్డులను ఏర్పాటు చేశారు. అయితే అవి మాత్రమే కాకుండా.. జాతీయ రహదారి 44 ప్రధాన రహదారి తోపాటు దూలపల్లి నుంచి నర్సాపూర్ రాష్ట్ర రహదారికి ఇరువైపులా దాదాపుగా 5 నుంచి 7 కిలోమీటర్ల వరకు ప్రకటన బోర్డులు, రోడ్డుకు ఇరువైపులా ప్లెక్సీలను ఏర్పాటు చేస్తున్నారు. అయితే రోడ్డుకిరువైపులా ఏర్పాటు చేసే నిబంధనలు లేకున్నప్పటికీ ఓ తాజా మాజీ ఎమ్మెల్యే అండతో ఆ నేతలు ఏర్పాటు చేస్తున్న ప్లెక్సీల కట్ అవుట్లతో ప్రయాణికుల రాకపోకలతో ఇబ్బందులకు గురవుతున్నట్టు స్థానికంగా మండిపడుతున్నారు. జాతీయ రహదారి విస్తరణ పనులు జరుగుతున్న సమయంలో ఇలాంటి బోర్డులను ఏర్పాటు చేయడం ద్వారా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని దీనిపై కొంపల్లి మున్సిపాలిటీ అధికారులు, అల్వాల్ ట్రాఫిక్ పోలీసులు తగు చర్యలు తీసుకొని ప్రమాదాలు జరగకుండా చూడాలని స్థానికులు కోరుతున్నారు.

నిబంధనకు నీళ్లు..?

అధికార పార్టీకి చెందిన కొంతమంది నేతలు తమ ప్రచార ఆర్భాటాలను ప్రధాన రహదారులు, దారులకు ఇరువైపులా అనధికారికంగా ఏర్పాటు చేయడం కారణంగా తీవ్ర విమర్శలకు తావునిస్తుంది. నిబంధనలకు విరుద్ధంగా భారీ కటౌట్లు, ఫ్లెక్సీలు అనాధికారికంగా ఏర్పాటు చేయడం కారణంగా ఖజానాకు గండి కొడుతున్నారని పలువురు మండిపడుతున్నారు. ఇలాంటి అనధికార ఫ్లెక్సీలను, కటౌట్లు నిర్వహణపై అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.

మహిళా ఖైదీల హక్కుల పరిరక్షణకు కృషి చేయాలి

శామీర్‌పేట, ఫిబ్రవరి 8: జైళ్లలో ఉన్న మహిళా ఖైదీల హక్కుల పరిరక్షణకు న్యాయ నిపుణులు కృషి చేయాలని వక్తలు పిలుపునిచ్చారు. శనివారం శామీర్‌పేటలోని నల్సార్ విశ్వ విద్యాలయంలో వైస్‌ఛాన్స్‌లర్ ప్రొఫెసర్ శ్రీకృష్ణదేవరావు ఆధ్వర్యంలో జాతీయ మహిళా కమిషన్ సహకారంతో నల్సార్ యూనివర్సిటీ ఆఫ్‌లా చైల్డ్ అండ్ యూత్ లా సెంటర్ జైళ్లలో ఉన్న మహిళా ఖైదీల కు చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. రిజిస్ట్రార్ వాసంతి అధ్యక్షతన జరిగిన సదస్సులో న్యా య నిపుణులు, న్యాయవాదులు, మహిళా కమిషన్ సభ్యులు పాల్గొని, మహిళా ఖైదీల హక్కులు, సత్వర న్యాయం, వారి పిల్లల పునరావాసం తదితర విషయాలపై విస్తృతంగా చర్చించారు. శిక్ష పడిన మహిళల్లో సానుకూల మార్పునకు కారాగాలు కేంద్రాలుగా మారాలని తమిళనాడు వెల్లూరులోని అకాడమీ ఆఫ్ ప్రిజన్స్ అండ్ కరెక్షనల్ సర్వీసెస్ మాజీ డైరెక్టర్ ఎంఆర్ అహ్మద్ అన్నారు.మొదటి సెషన్ చర్చలో న్యాయ నిపుణులు, పలు రాష్ట్రాల మహిళా కమిషన్ సభ్యు లు సతీదేవి, ఇందిరా, ఎం. రామస్వామి, రాఖీ, రిజ్వాన్ అక్తర్, అజయ్‌కుమార్, ఐఐటీఢిల్లీకి చెందిన డాక్టర్ మహూయ బందోపాధ్యాయ పాల్గొన్నారు. న్యాయ సహాయాన్ని పొందడంలో సవాళ్లు, న్యాయ సహాయాన్ని అందించడంలో లీగల్ ఎయిడ్ సర్వీసెస్ అథారిటీల పాత్రపై రెండో సెషన్‌లో చర్చ జరిగింది. సామజిక కార్య కర్త భూమిక మహిళా పత్రికా, సహ్యా కేంద్రం నిర్వాహకురాలు , న్యాయ వేత్త కొండవీటి సత్యవతి, టాటా ఇని స్టిట్యూట్ ఆఫ్ అసోసియేషన్ సైన్సెస్ ప్రొఫెసర్ విజమ్ రాఘవన్, కర్ణాటకకు చెందిన డేవిస్, తమిళనాడు చెందిన డాక్టర్ బ్యూలా ఇమ్మాన్యు యేల్, పుదుచ్చేరికి చెం దిన డాక్టర్ ఎస్.శాంతలక్ష్మి, నల్సార్ యూనివర్సిటీ ప్రొఫెసర్ మురళీ కర్ణం పాల్గొన్నారు.

సదస్సులో పాల్గొన్న వీసీ ప్రొఫెసర్ శ్రీకృష్ణ దేవరావు, న్యాయ నిపుణులు